https://teluguislam.net



# 'సిఫారసు' విషయంలో బహుదైవత్వ భావనలు

**4వఅంశం:** ప్రవక్తలు, పుణ్యాత్ములు, మహాత్ములు ప్రళయదినాన దేవుని దగ్గర సిఫారసు చేసి తాము తలచిన వారందరికి క్షమాభిక్ష పెట్టించగలరని, దేవుడు వారి సిఫారసు త్రోసిపుచ్చడని నమ్మటం బహుదైవత్వ (షిర్క్) విశ్వాసం.

﴿ وَ يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللهِ مَا لَا يَضُرُّهُمْ وَ لَا يَنْفَعُهُمْ وَ يَقُوْلُوْنَ هٰؤُلَآءِ شُفَعَآؤُنَا عِنْدَ اللهِ قُلْ أَتُنَبِّئُوْنَ اللهَ بِمَا لَا يَعْلَمُ فِي السَّمٰوَاتِ وَ لَا فِي الْاَرْضِ سُبْحٰنَهٗ وَ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ○ ﴾ (18:10)

"ఈ ప్రజలు అల్లాహ్‌ను త్రోసిరాజని తమకు నష్టాన్ని గానీ, లాభాన్ని గానీ కలిగించలేని వారిని పూజిస్తున్నారు. పైగా "వారు మా గురించి అల్లాహ్ దగ్గర సిఫారసు చేస్తారు" అని అంటున్నారు. ప్రవక్తా! వారితో ఇలా అను: ఆకాశాలలో గానీ, భూమిలో గానీ అల్లాహ్ ఎరుగని విషయాన్ని గురించి ఆయనకు మీరు తెలుపుతున్నారా?" ఆయన పరిశుద్ధుడు. ఈ ప్రజలు చేసే షిర్కుకు అతీతుడూ, ఉన్నతుడూను". *(యూనుస్:18)*

﴿ وَ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللهِ اٰلِهَةً لَّعَلَّهُمْ يُنْصَرُوْنَ ○ لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَهُمْ وَ هُمْ لَهُمْ جُنْدٌ مُّحْضَرُوْنَ ○ ﴾ (75-74:36)

"వారు అల్లాహ్‌ను కాదని ఇతరులను దేవుళ్ళుగా చేసుకున్నారు. తమకు వారి నుండి సహాయం లభిస్తుందని ఆశలు పెట్టుకొని ఉన్నారు. కాని వాస్తవానికి వారు (ఆ మిథ్యా దేవుళ్ళు) వారికి ఏ సహాయమూ చేయలేరు. అయినా ప్రజలు వారి కోసం సైన్యం లాగా సర్వ సన్నద్ధులై ఉన్నారు." *(యాసీన్: 74-75)*

﴿ وَالَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ أَوْلِيَآءَ مَا نَعْبُدُهُمْ إِلَّا لِيُقَرِّبُوْنَآ إِلَى اللهِ زُلْفٰى إِنَّ اللهَ يَحْكُمُ بَيْنَهُمْ فِيْ مَا هُمْ فِيْهِ يَخْتَلِفُوْنَ ○ إِنَّ اللهَ لَا يَهْدِيْ مَنْ هُوَ كٰذِبٌ كَفَّارٌ ○ ﴾ (3:39)

"ఇక ఆయనను (అల్లాహ్‌ను) కాదని ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు, "వారు మమ్మల్ని అల్లాహ్ దగ్గరికి చేరుస్తారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాం" అని అంటారు. అల్లాహ్ నిశ్చయంగా వారు విభేదిస్తున్న అన్ని విషయాలను గురించి వారి మధ్య తీర్పు చెబుతాడు. అసత్యవాదీ, సత్యధిక్కారీ అయిన ఏ వ్యక్తికీ అల్లాహ్ సన్మార్గం చూపడు."

*(సూరె జుమర్:3)*

https://teluguislam.net



**5వ అంశం :** ఫలానా ఆయన దేవునికి ప్రియమయిన దాసుడనీ, దేవుడు తన అధికారాల్లో కొన్నింటిని అతనికి ప్రదానం చేశాడనీ, తత్కారణంగా ప్రళయ దినాన ఆయన సిఫారసు తమల్ని దైవశిక్ష నుండి విడిపిస్తుందనే విశ్వాసం షిర్క్ (బహుదైవత్వ) విశ్వాసం.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ كَانَ الْمُشْرِكُوْنَ يَقُولُونَ لَبَّيْكَ لَا شَرِيكَ لَكَ قَالَ فَيَقُولُ رَسُوْلُ اللهِ ﷺ (( وَيْلَكُمْ قَدْ قَدْ فَيَقُولُونَ إِلَّا شَرِيكًا هُوَ لَكَ تَمْلِكُهُ وَمَا مَلَكَ يَقُولُونَ هَذَا وَهُمْ يَطُوفُوْنَ بِالْبَيْتِ.)) رَوَاهُ مُسْلِمٌ (1)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: (అజ్ఞాన కాలంలో) బహుదైవారాధకులు (తల్బియాను) ఈ విధంగా పఠించేవారు: "ప్రభూ! నీ సన్నిధిలో హాజరయ్యాము. నీకు సాటి రాగల వారెవరూ లేరు. కాని ఒక భాగస్వామి మాత్రం ఉన్నాడు. అతనికి కూడా యజమాని నీవే. అతనికి ఎలాంటి అధికారం లేదు."

బహుదైవారాధకులు పై విధంగా నినదిస్తూ దైవగృహం (కాబా) గృహం చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారు.

ఆ వాక్యాలు విన్నప్పుడల్లా దైవప్రవక్త (సల్లం) (తన అనుచరుల్ని మందలిస్తూ) "మీరు నాశనమయిపోదురుగాక! నీకు సాటి రాగలవారెవరూ లేరు అని అనండి చాలు. (ఆ తరువాత బహుదైవారాధకులు చెప్పే మాటలు చెప్పకండి)" అని అనేవారు. (ముస్లిం)★

**గమనిక :** అజ్ఞాన కాలపు బహుదైవారాధకుల 'తల్బియా'ను పరిశీలించగా బోధపడే విషయం ఏమిటంటే వారు కూడా సర్వసృష్టికి కర్త, యజమాని, పాలకుడు ఒక్క అల్లాహ్ యేనని నమ్మేవారు.కాకపోతే తమలోని పుణ్యాత్ముల్ని, మహాత్ముల్ని తమను దేవుని దగ్గరకు చేర్చే మధ్యవర్తులుగా, సిఫారసుదారులగా భావించేవారు. దేవుడు తన అధికారాల్లో కొన్నింటిని వారికి ప్రదానం చేశాడని గుడ్డిగా నమ్మేవారు. అందుకే దైవప్రవక్త (సల్లం) ఆ విశ్వాసాన్ని బహు దైవత్వ విశ్వాసంగా ఖరారు చేస్తూ తల్బియాలో నుంచి "ఒక భాగస్వామి తప్ప" అనే వాక్యాన్ని తొలగించేశారు. అనుచరుల్ని దాన్ని పఠించవద్దని వారించారు.

★ సహీహ్ ముస్లిం హజ్ ప్రకరణం